

శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: గురుసేవ– సాధన

సంపుటి: 01 సంచిక: 07
31-January-2018


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాదా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.


**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/Readiness2ServeSadguru.mp3

సద్గురు సేవ ఎలా చేయాలో, గురుసేవకు తగినట్లు శరీరాన్ని ఎలా సిద్ధం చేసుకొని నిలుపుకోవాలా, ఆ మర్గంలో వచ్చే అవాంతరాలను ఎలా గుర్తించి తొలగించు కోవాలో, అలా చేస్తే మాత్రమే కలిగే గురుకృప ఎలా ఉంటుందో సత్సంగం లో సార్ అనుభవ పూర్వకం సందేశం గా హెచ్చరించటమే కాక సద్గురువు మననుండి ఏమి ఆశిస్తారో తెలుపుతున్నారు.

**శరీరం ఇంద్రియం ప్రాణం అర్ధ స్వజన బాంధవాన్| ఆత్మ దారాధికం సర్వం సద్గురుభ్యో నివేదయేత్||**

గురుసేవ: అనుభవ పూర్వక పాఠం

శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రసాద్ ని దగ్గరకు తీసుకుని గురుసేవ చేయించటం, దాని ద్వారా నేర్పించిన పాఠాలు, శారీరక మానసిక మార్పులు, పైగా అడగకనే ఇచ్చిన వరాలు ఇక్కడ ప్రస్తావించబడ్డాయి. ప్రసాద్ ఈ క్రింది విధంగా చెపుతున్నాడు.

శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీ వెంకటేశ్వర్లు గార్లు నా తల్లిదండ్రులు. మా అమ్మగారు ఎక్కువగా 'కృషితో నాస్తి దుర్భిక్షం' అనే మాట చెప్పటం వలన దేనికైనా మంచి కృషి చేయటం, మా నాన్నగారు పౌరాణిక విషయాలు చెప్పటం వలన దైవారాధన మీద ఇష్టం కలగటం, సాధారణంగా జీవించటం చిన్నప్పటి నుండి (కొంత) అలవాటు అయినా శ్రీ సార్ సాంగత్యం వల్లనే నా లోపాలు తెలుసుకుని, తొలగించుకునే మార్గం దొరికి చక్కటి మార్గంలో అడుగిడినాను. సార్ సాంగత్యం నాకు ఎలా కలిగిందో, వారి గొప్పదనం నాకు ఎలా అనుభవమైనదో, వారి సాంగత్యంతో నాకు నేర్పిన పాఠాలు కొన్ని ఎక్కడ ప్రస్తావిస్తాను.

**నా జీవితంలో ఊహించని మలుపు:** నేను MTech చేస్తున్నప్పుడు శ్రీ రవికుమార్ గారు చేస్తున్న సత్సంగాలకి హాజరవటం, వాటిల్లో సాయిబాబా గురించి, శ్రీ దత్తాత్రేయస్వామి గురించి, శ్రీ వెంకయ్యస్వామి గురించి తెలవటం. వారి జీవిత చరిత్రల పారాయణ వల్ల నాకు ఉద్యోగం వచ్చింది. శ్రీ రవికుమార్ సార్ (విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రొఫెసర్) ద్వారా శ్రీ సుబ్బరామయ్య సార్ (సార్) గొప్ప మహనీయులని 1999వ సంవత్సరంలో చెప్పారు. వీలున్నప్పుడు శ్రీ వెంకయ్యస్వామి దర్శనం, సార్ దర్శనం చేసుకోమన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత నాకు 1999 డిసెంబర్ నెలలో సార్ మొదటి దర్శన భాగ్యం కలిగింది. రవికుమార్ సార్ 2001లో ఎంత వీలయితే అంతసేపు సార్ సేవ చేసుకోమని చెప్పారు. సార్ వద్దకు వెళ్ళినప్పుడు ఏదైనా పని చెప్పండి సార్ అంటే "పని చేస్తావా? రా!" అని వెంటనే నన్ను ఒక పని మీద తీసుకుని వెళ్తూ శ్రీ వెంకయ్యస్వామి దర్శనానికి వచ్చిన శ్రీదర్గాస్వామి దర్శనం చేయించారు. అప్పటినుండి సార్ నా చేత ఎన్నో పనులు చేయించారు. వీలున్నపుడల్లా రవికుమార్ గారు సార్ గొప్పతనం చెప్పటం వల్ల నాకు సార్ మహనీయులనే భావం దాదాపు మొదటి నుండి ఉండేది. ఇంతటి భాగ్యం కలిగించిన రవికుమార్ గారికి హృదయపూర్వక నమస్కారములు.

**నా జీవితంలో ఊహించని శాశ్వత మలుపు: సార్ దర్శనం (1999 డిసెంబర్)**

సార్ మొదట నేర్పించిన పాఠం. దేవుడు మననుండి కోరేది ఏమిటి? మన మనస్సు, కాలము, కృతజ్ఞత. కృతజ్ఞత దగ్గర జ్ఞ వ్రాయాలా, ఘ్న వ్రాయాలా అని సందిగ్ధంగా ఉన్నాను. 3-4 అడుగుల దూరంలో కూర్చున్న సార్ వెంటనే ఏమి రాస్తున్నావు అని అడుగగానే కృతజ్ఞత అని స్ట్రైక్ అయ్యింది. సార్ సర్వజ్ఞత్వం, సర్వ ప్రేరణత్వం అలా గుర్తింపు కల్గించి నా కు వారి పట్ల ఎరుకను కూడా కలిగించారు. ఈ రోజు సార్ చేసిన మేలును గుర్తుంచుకుని సార్ కి కొంతైనా కృతజ్ఞత కలిగి ఉన్నానంటే కేవలం సార్ కృప.

ముఖ్యంగా సార్ ఏ పని చేసినా శ్రీ వెంకయ్యస్వామికి విన్నవించేవారు. ఒకరోజు ఉదయం స్కూల్ దగ్గర త్వరగా చేయాల్సిన పని ఉంది. పనికి బయలుదేరుతూ మధ్య దారిలో స్వామి దర్శనానికి తీసుకు వెళ్ళుతూ "స్వామిని కాదని వెళ్ళామంటే అక్కడ పని అవదు" అని చెప్పారు. అందువలన ఏదైనా పని చేసే ముందర సార్ కి చెప్పి చేయటం నాకు అలవాటు అయ్యింది.

**<u>సార్ శారీరిక దారుఢ్యం అమోఘం మరియు స్ఫూర్తిదాయకం:</u>**

వారం వారం గొలగమూడికి వెళ్తున్నప్పుడు సార్ "ప్రసాద్ కి చెప్పవలసిన" పనులు అని ఒక లిస్టు వ్రాసేవారు. వాటిలో ముఖ్యంగా రేకులు, చెక్కలు, బిల్డింగ్ కు కావలసిన సామానులు. వరండాలో కూర్చుని ఏమి తీసుకురావాలో చెప్పటం మొదలుపెడతారు. ఉదాహరణకు మొదటి వస్తువు రేకులనుకోండి. కూర్చున్న 60 సంవత్సరాల సార్ ఒక ఉదుటున లేచి అక్కడే ఉపయోగించిన రేకుల నమూనా చూపెడతారు. వాటి రేటు, ఎక్కడ తీసుకురావాలో, మిగిలిన విషయాలు చెప్పేవారు. ఇప్పుడు వచ్చి కూర్చుంటారు. రెండవ వస్తువు చెక్కలైతే మరలా లేచి వాటిని చూపించి వాటి గురించి వివరాలు చెప్పి వచ్చి వరండాలో మరలా కూర్చుంటారు. ఇలా ఎన్ని ఐటమ్స్ ఉంటె అవసరమైన వాటన్నింటికి సార్ లేచి వివరాలు చెప్పి కూర్చునేవారు. నాకప్పటికి 25 సంవత్సరాలు. నేను సార్ యొక్క స్పీడ్ అందుకోలేక పోయేవాడిని, సార్ లాగా అన్నిసార్లు లేచి కూర్చోలేకపోయేవాడిని. నెల్లూరు వెళ్లి సార్ చెప్పిన వస్తువులు తీసుకువచ్చేవాడిని. అన్ని వస్తువులు బానే ఉండేవి! కొసమెరుపు ఏమిటంటే నేను రవ్వ పట్టించుకు రమ్మంటే పిండి పట్టించుకు వస్తానని, ఒకటికి రెండు పనులు చేస్తానని మా నాన్న ఇప్పటికీ అత్యవసరమైతే తప్ప నాకు పనులు చెప్పారు. సార్ ఏ నమ్మకంతో నాలాంటి పని రానివాడికి పనులు చెప్పేవారో! దీనిని బట్టి సార్ చెప్పిన పనులు నేను చేసినట్లా? సారే నా చేత చేయించినట్లా?

సార్ పూజ చేసి వస్తూ వస్తూ క్యూలో ఎవరైనా అడ్డు వచ్చినా, రద్దీగా ఉన్నా క్యూ కి ఉండే ఇరుకు ఇనుప రాడ్ల మధ్యనుండి తన శరీరాన్ని భూమికి సమాంతరంగా వంచి చాలా సునాయాసంగా బయటకు వచ్చేవారు.

ఒకరోజు శ్రీ సాయి మాస్టర్ నిలయం ఆడవాళ్ళ బాత్రూంలు బాగుచేస్తూ సార్ నన్ను సుత్తి వాళ్ళింట్లో నుండి తీసుకురమ్మంటే నేను 5 అడుగుల ఎత్తు ఉన్న గోడ దూకి వెళ్లి ఒక నిమిషంలో తీసుకువచ్చాను. సార్ చాలా ఆశ్చర్యంగా ఎలా అంత త్వరగా వెళ్లి వచ్చావు అని అడిగి తెలుసుకున్నారు. పని అయిపోయిన తర్వాత పనిచేసిన వారందరమూ బావి వైపు నుండి సార్ వాళ్ళింట్లోకి వచ్చాము. మేము తిరిగి వచ్చేసరికే సార్ గోడ దూకి వచ్చి ముసిముసిగా నవ్వుతున్నారు.

బ్రహ్మంగారి మఠం maintenance కోసమని ఎదురుగా ఒక బిల్డింగ్ కట్టిస్తున్నారు. అ బిల్డింగ్ ని నీళ్ళతో క్యూరింగ్ కోసమని సార్ ఆ రోజుల్లో ప్రొద్దున్నే 5గం:30ని||లకి వెళ్లి చేసేవారు. సార్ మన్ననలు పొందాలని నేను సార్ కంటే ముందు వెళ్లి క్యూరింగ్ చేస్తున్నాను. సార్ వచ్చి ఆశ్చర్యంగా ఎప్పుడొచ్చావు అని అడిగి పని చేసినందుకు ప్రేమగా మాట్లాడారు. తర్వాత రోజు ఉదయం నేను 5గంటలకి వెళ్ళితే సార్ అప్పటికే సగం పైన క్యూరింగ్ చేసేసారు.

సుమారు 2007-2011 సంవత్సరాలలో మే, జూన్ నెలలు ఎండలు విపరీతంగా ఉండేవి. మధ్యాహ్నం సుమారు 2 గంటలకి బయటకి వెళ్లి పనిచేయాలంటే నేను భయపడేవాడిని. అన్నం తిని సార్ ఇంట్లోకి వెళ్ళితే అక్కడ ఉండేవారు కాదు. కట్టించే బిల్డింగ్ ల దగ్గరకి సార్ వెళ్లి క్యూరింగ్ కానీ, క్రింద పడిన మేకులు, రాళ్లు మొ తీయటం, మట్టి చదును పెట్టటం చేసేవారు.



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ఇవన్నీ ఎందుకు చేసేవారు? సార్ ను అడిగేవారు, ప్రశ్నించేవారు ఎవరూ లేరు? కానీ శ్రీ సార్ తనకు తనే ఎప్పుడైనా చేప్పేవారు. స్వామి చక్కటి ఆరోగ్యం ఇచ్చి, తినటానికి లోటు లేకుండా చేసి, అన్ని వసతులు (వుండటానికి) కల్పించి ఇన్ని చేస్తే మనం lazy గా గడిపేస్తే మనకు పుట్ట గతులు వుంటాయా అని. (స్వామి "ఛి ! use less fellow తీసే !!" అనుకుంటారని.). సాయి కౌన్ రే !! అని రాత్రి లాంతర్ తో భక్తుల సేవ చేసేది కూడా చెబుతుండే వారు. భగవంతుడు మనకీ ఇచ్చిన దానికి కృతజ్ఞతతో పరోపకారం కోసం జీవించాలని నేర్పుతున్నారు.

**సొంత తెలివితేటలు వదలటం**

ఒక శనివారం నెల్లూరు పెళ్లి పేదాయపాలెం SBI బ్రాంచ్ లో సార్ పెన్షన్ పని, గాంధీ బొమ్మ దగ్గర పంజాబ్ నేషనల్ బ్యాంకు లో సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ పని, భక్తవత్సల నగర్ లో మదర్ థెరిసా ఆశ్రమంలో పని చెప్పిన ఆర్డర్ లో చేయమని చెప్పారు. సార్ చెపుతున్నప్పుడే నాకు ఆ ఆర్డర్ చుట్టుతిరుగుడుగా ఉందనిపించింది కానీ సార్ చెప్పినట్లు చేద్దామని ఏమీ మాట్లాడలేదు. సార్ టిఫిన్ చేసి వెళ్ళమని చెప్పాక నేను వెళ్లి అన్ని ప్రిపేర్ చేసుకుని నెల్లూరు వెళ్ళే ముందర సార్ దగ్గరకి వెళ్ళాను. సార్ నా కోసం ఎదురుచూస్తూ నన్ను చూసి "నీ కోసమే చూస్తున్నాను, ఇందాక చెప్పినట్లు గాక మొదట పేదాయపాలెం SBIలో పనిచూసుకుని, మదర్ తెరిసా ఆశ్రమంలో పనిచూసుకుని , గాంధీ బొమ్మPNBకి వెళ్ళు. శనివారం కాబట్టి PNB త్వరగా క్లోజ్ చేస్తారని చెప్పాను. దానమ్మ నాయాల్ది, ఉంటే ఉంటుంది లేకపోతే లేదు" అని చెప్పారు. ఇది చాలా చిన్న విషయంగా ఉండవచ్చు కానీ నాకు మాత్రం వారి భోదనా దక్షత "నా స్వంత ఆలోచనలు వదలమని సార్ కు శరణాగతి చేస్తే (చెప్పినట్లు సిద్ధం అయితే మంచిదని) అవసరమైతే సారే మార్పులు చేస్తారని" తెలుసుకున్నాను.

ఒకసారి సార్ తో మాట్లాడుతూ 'సార్ గురువు చెప్పిన వస్తువు కన్నా మంచి వస్తువు దొరికితే ఏం చేయాలి' అని అడిగితే సార్ "గురువు చెప్పినట్లే చేయాలి. నష్టం వస్తే గురువుకే వస్తుంది" అని చెప్పారు.

ఒక మధ్యాహ్నం సార్ ఒక రంపం, కొన్ని చెక్కలు ఇచ్చి కొయ్యమన్నారు. రంపానికి పదును లేదు. సార్ ఇచ్చారని దానితోనే కోస్తున్నాను. సార్ ఎదురుగా కూర్చొని ఉన్నారు. మోచేయి పొడవుగా ఒక చెక్కను కోయటానికి చాలాసేపు (పది నిమిషాల పైన అని ఊహిస్తున్నాను) పడుతోంది. సార్ చెప్పిన మాట "మంచి పనిముట్టు ఉంటే సగం పని అయిపోయినట్లే" గుర్తొచ్చి సార్ తో 'రంపం పదును పెట్టనా సార్ " అన్నాను. సార్ వెంటనే చిన్నగా నవ్వి అక్కర్లేదు అని ఒక సుత్తితో నేను కోస్తున్న చెక్కను ఒక దెబ్బ కొట్టేసరికి అది ఊడిపోయింది. వెంటనే ఆ చెక్కలు లోపలి తీసుకు వెళ్లిపోయారు. నాకు వెంటనే 'ఛ! సార్ కి ఆ మాత్రం తెలియదా! నోరు మూసుకుని చెయ్యకుండా" అని అనిపించింది. కానీ సార్ నా కా భోధ హృదయగతం కావటానికే అలా చేసారేమో.

**పరోపకారార్ధమిదం శరీరం**

శ్రీ వెంకయ్యస్వామి మందిరం నుండి మురికి నీరు పోవటానికి కాలువ కోసం లోతుగా గుంటలు త్రవ్వారు. సీతారామయ్య అంగడి ప్రక్క నుండి బ్రహ్మం గారి మఠం వెళ్ళే రోడ్డులోకి వెళ్ళేవారు చుట్టూ తిరిగి వెళ్ళుతున్నారు. అ వారం శనివారం నేను సార్ దగ్గరకి వెళ్ళగానే ఒక పెద్ద నాపరాయి చూపించి దానిని నున్నగా చేయమని చెప్పి చేయించారు. అ తర్వాత సార్ సైకిల్ మీద ఆ నాపరాయిని సీతారామయ్య అంగడి ప్రక్కసందు గుంటకి వేయించారు. కొంతమంది నడిచి వెళ్ళటం చూసి చాలా తృప్తి పడ్డారు. కొంతమందికి నేను రాయి వేశానని చెప్పారు.

**ఉద్యోగంలో ఇబ్బందులు లేకుండా చేసి సార్ కి సేవ చేసుకునే భాగ్యం కలిగించటం**

నేను ఉద్యోగం మానేసి సార్ దగ్గర ఉండి నెల్లూరు లో లెక్చరర్ గా చేద్దామనుకున్నాను. సార్ కి ఈ విషయం చెప్పలేదు. ఒక ఆదివారం ఉదయం సత్సంగంలో సార్ భరద్వాజ మాస్టర్ గురించి చెపుతూ సందర్భా లేకుండా నా వంక వేలు చూపించి "ఉద్యోగం రాజీనామా చేయద్దు" అని చెప్పారు. అంతే ఇంక ఉద్యోగం మానెయ్యాలనే ఆలోచన పోయింది. నాకు నా స్వంతంగా వ్యాపారం చేయాలనే ఒకే కోరిక ఉండేది. దమ్మపేట వెంకటేశ్వరరావు వ్యాపారం పెట్టి చేస్తున్నప్పుడు అతనికి చాలామంది బాకీ పెట్టి ఇవ్వలేదు. సార్ కి అతను ఆ విషయం చెపుతున్నప్పుడు సార్ నా వంక చూచి "నువ్వెప్పుడు వ్యాపారం చేయకు" అన్నారు. అంతే ఆ ఆలోచన కూడా పోయింది. ఒక తరుణంలో నా ఉద్యోగంలో నన్ను టీం లీడర్ గా ఉన్నాలనుకున్నప్పుడు సార్ ఇచ్చిన సలహా: టీం లీడర్ గా ఉంటే డబ్బులు వస్తాయి తప్ప నీకేమి రాదు. Individual contributor గా ఉండమని, చేసే పని మీద ఇష్టం, అభినివేశం ఉండాలని చెప్పారు. ఈ నిర్ణయంతో ఆఫీస్ లో హాయిగా ఉండేది. నా

పని నేను చేసుకుంటానని మా మేనేజర్ వాళ్ళు నన్నెప్పుడూ ప్రశ్నించేవాళ్ళు కాదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు గొలగమూడి వచ్చి సార్ దగ్గర నుండి పని చేయటానికి, సార్ సేవ చేయటానికి మా కంపెనీ వాళ్ళు ఏనాడూ అడ్డుపెట్టలేదు. సార్ కూడా వారి సేవకు వారే మార్గం ఏర్పరిచారు అని ఇప్పుడు తెలుస్తోంది.

**సార్ కి పని turnover తో సంబంధం లేదు; మన కుండే readyness and live in the present లో ఉన్నామా లేదా, పని అయినా అవ్వకపోయినా ఎలా ఉన్నాము అనేది చాలా keenగా చెపుతున్నట్లు అనిపించేది.**

సార్ ఇంటి వెనుక పెరట్లో రెండు రూములు కట్టటానికి పిల్లర్ల కోసం గుంటలు త్రవ్వారు. ఒకరోజు ఆ గుంటల్లో పని చెప్పారు. ఒక 5-6 మందిమి ఒకే గుంటలో పని చేస్తున్నాము. సార్ పని చెప్పి 20నిమిషాల పైన అయ్యింది. కొంతమంది ఇంకా చాలు అంటున్నారు, నాకేమో సార్ వచ్చి చెపుతారు కదా అనిపించి పని చేస్తున్నాను. కొంతసేపటికి ప్రక్కవారి మాట విని పని ఆపాను. వెంటనే సార్ వచ్చి “ఏం స్వామీ! అప్పుడే ఆపేశావు?” అని నన్ను ఒక చురక వేశారు.

బ్రహ్మంగారి మఠం ఎదురు బిల్డింగ్ కట్టేటప్పుడు శనివారం సాయంత్రానికి పూర్తిగా లెట్రిన్ ట్యాంక్ గుంట త్రవ్వటం పూర్తి అవలేదు. నేను ఆదివారం ఉదయం మిగతా గుంట చాలా త్వరగా త్రవ్వేద్దామని ఎలా చేస్తే త్వరగా అవుతుందో ఎన్నో ఆలోచనలు చేశాను. కానీ సార్ ఆదివారం బ్రహ్మంగారి బిల్డింగ్ దగ్గర చాలా తక్కువ పని చేయించారు. లెట్రిన్ గుంట త్రవ్వటం పని అసలు చేయించలేదు. నాకైతే సార్ నీ బోడి ఆలోచనలతో ఏమి చేస్తావోయి అని అన్నట్లు అనిపించింది. ఇలాంటి సందర్భాలు ఎన్నో అనుభవం.

సార్ పనికి వచ్చేటప్పుడు ఎవరో ఒకరం సైకిల్ మీద తీసుకువెళ్ళే అవకాశం కలిగింది. ఒకరోజు మధ్యాహ్నం సార్ ను తీసుకు వెళదాము అని నేను ముందర వెళ్లితే సార్ “నేను నడిచి వస్తాను. నువ్వెళ్ళు” అన్నారు. నేను కొంచెం disappoint అవుతుండగా సార్ చెప్పిన “సిద్ద్యసిద్ధ్యో సమోభూత్వా” గుర్తువచ్చింది. మనస్సు ప్రశాంతం అయ్యింది. నేను బయలుదేరి, సార్ ఇంటి దగ్గర ఒకరితో మాట్లాడుతున్నాను. సార్ బయలుదేరారు. వేణుగోపాల్ గారు సార్ ను చూసి “ఎందుకు సార్ మీరు నడుస్తున్నారు” అని అక్కడే ఉన్న నన్ను పిలిచి సార్ ని సైకిల్ మీద తీసుకువెళ్ళమన్నారు. సార్ ఏమాత్రం అసహనం వ్యక్తం చెయ్యలేదు. నాకు సార్ ని సైకిల్ మీద తీసుకువెళ్ళే భాగ్యం కలిగింది.

ఒకరోజు ఉదయం సాయి మాస్టర్ నిలయం-2 బిల్డింగ్ కి, స్కూల్ దగ్గర కూడా ఏదో పనికి వెళ్ళాలి. (ఇవి రెండు ఎందుకో ఇప్పుడు గుర్తులేదు కానీ ఒక టైం లోపల చేయాలి). అందువలన సార్, నేను ముందర సాయి మాస్టర్ నిలయం-2 బిల్డింగ్ కి బయలుదేరాము. మధ్యదారిలో స్కూల్ దగ్గర పని ఎలా చేయాలో ఆలోచనలు చేసి సార్ కి చెప్పను. సార్ చాలా షార్ప్ గా “ఇక్కడ పని గురించి ఆలోచించకుండా తర్వాత పని గురించి అలోచిస్తావేంటి?” అని గట్టిగా హెచ్చరించారు.

ఒకసారి సార్ నాతో ఒకరిని ఉద్దేశిస్తూ “నేను తిట్టానని దానినే తలుచుకుంటూ ఉంటాడు. తిట్టాము, అయిపోయింది అన్నట్లు ఉండాలి” అని చెప్పారు. సార్ కు తిట్టమన్న భావం వుండదు అవసరమైన మార్పు తీసుకు రావటమే వారికి ప్రధానం. అదే మననుండి కూడా ఆశిస్తారు.

సార్ సాంగత్యం వల్లనే నా కు శ్రీ స్వామి పై విశ్వాసము, చక్కటి ఉద్యోగము, అద్భుతమైన అనుభవాలు, చక్కటి జీవన మార్గం పట్ల ఆసక్తి, కొంతైన సార్థకం చేసుకొనేల దర్గా స్వామి వారి లీలాల, సార్ వల్ల ఇతరులకు నాకు కల్గిన అనుభవాల సేకరణ, నిష్కామ కర్మ పట్ల అత్యంత శ్రద్ధ, మొ || ఏర్పడటం జరిగింది. శ్రీ సార్ నాకు ప్రతేకంగా అప్పగించిన శ్రీ సాయి మాస్టర్ విద్యాలయం నిర్వహణ, హృదయ పూర్వక సార్ పూజ, చక్కటి విధి నిర్వహణ మొ || కూడా శ్రీ సార్ కు తృప్తి కలేగేలా నాచే ఆచరింప చేసి నాలోని బలహీనతలను అత్యంత సులభంగా అధిగమించేలా నా మనస్సు పూర్ణంగా వారి పరం అయ్యేలా చేయమని ప్రార్థిస్తూ

మీ ప్రసాద్



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## గురుసేవ ఆచరణ పూర్వక వ్యాఖ్య

ఈ సంచికలోని గురుగీత శ్లోకం గురుసేవ శారీరక, ఇంద్రియ(వాచిక), మానసిక స్థాయిలలోనూ, ఆశ్రమ ధర్మాన్ననుసరించి తను, తనవారు, బంధువులు, మొ|| గా గల అందరినీ గురువు పరం చేయటం లోనూ, ధనము మొ || గా గల తన కిష్టమైన వాటినన్నింటిని చివరకు తనకు అత్యంత ఇష్టమైన ప్రాణం సైతం గురువు చేతిలో, గుర్వాజ్ఞాలో సంతోషంగా నిలిపి, నిశ్చింతగా ఉండటం లోను, అది సహజ సిద్ధ మవటం లో పూర్ణమవుతుందని తెలుపుతోంది.  అట్టి గురు సేవకు సజీవ ఉదాహరణలుగా శ్రీ సాయి తన ప్రాణాలన్నింటినిదృష్టి లో నిలిపి గురువు పై కేంద్రీకరించి సర్వాన్ని విస్మరించి ధ్యానస్థులవ్వటం, శ్రీ మాస్టారు శ్రీ సాయి నాధుని వద్ద అనుభవం పొందిన నుండి శ్రీ సాయి గూర్చి తెలుసు కోవటం గూర్చి, వారి ఆశీస్సులతో ఇతర మహాత్ముల సందర్శన ఆశీస్సుల గూర్చి పడిన తపన, శ్రీసాయినాధుని మార్గమనందరికీ విశదపరచుటకై గురు సేవలో భాగంగా జీవిత పర్యంతం శ్రీ సాయిపై నిష్ఠ వహించి శ్రమించటం, "శ్రీ మాస్టారి భోధామృతం"లో వివరించిన విధంగా వివిధ సందర్భాలలో వారి ఆచరణ తలపుకు రాగా, మనతో మసలిన శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం 'పై' గురు గీత శ్లోకానికి సజీవ ఆచరణగా కనపడుతుంది.

### గురు సేవ కు ఆరంభం మానవత్వ విలువలా?:

ఈ విధమైన గురు సేవకు, సంపూర్ణ శరణాగతికి ప్రధమ పరిణితి చక్కటి మానవత్వంతో కూడిన ప్రాధమిక జీవనమే అనేది శ్రీ మాస్టారి "సరైన మానవత్వం అలవడిన తరువాతనే కానీ ఆధ్యాత్మిక జీవనం సిద్ధించదు" అన్న వాక్యం తెలుపుతుంది. శ్రీ సార్ చిన్నతనం లోని ఎన్నో సంఘటనలు:

- ఒక పెద్దావిడ విపరీత జిల నుండి విముక్తికి ఆసుపత్రి లో చేర్పించిన వయసుకు మించిన పరిణితి,
- Lab పరీక్షకు ఆలస్యం అయినా ఒకరి కాలిలోని ముల్లు తీసి బాధనుండి విడుదలచేసే నిస్వార్ధత,
- అమానుషంగా భార్యను దండిస్తున్న వ్యక్తిని, అధర్మంగా అసక్తున్ని చేసి ఒక sweet వ్యాపారస్థునికి నష్టం చేసిన  తుంటరులకు బుద్ధి చెప్పిన వైనం(ధైర్యం, ఆత్మ విశ్వాసం)

శ్రీ సార్ మానవత్వాన్నే కాక, ఉత్తమ సంస్కారాలను, ధర్మాచరణ ఇతరులలోని దైవానికి సేవ ద్వారా జీవించే విధానాన్ని తెలుపుతున్నాయి. ఈ మానవత్వబుద్ధితో ఆర్జించిన విశేష పుణ్యం ద్వారా శ్రీ భరద్వాజమాష్టారి వంటి దివ్య స్వరూపుల సాంగత్యం పట్ల ఆకర్షణ, ఆసక్తి వారి మాటలను తు||చ|| తప్పక విశేష శ్రమతో పాటించే గురు సేవ ఆరంభమైందనిపిస్తుంది.

### శారీరక సేవతో గురుసేవ మొదలా ?

ముఖ్యంగా మాష్టారి సాంగత్యానికి వారం వారం వెళ్ళడం, అచ్చట మందిర నిర్మాణ పనులలోను, భక్తులకు అన్న, ఆహారాదులు స్వయంగా వండి లభ్యమయ్యే సదుపాయం కల్పించటంలోనూ చేసిన సేవలు శ్రీ సార్ మొదటగా ఆరంభించినశారీరక గురు సేవను తెల్పటమే కాక, శ్రీ మాష్టారు వ్రాసిన లెటర్లో అది ప్రత్యేకంగా ప్రస్తావించటం గురు సేవలో శారీరక(తను) సేవకు గల ప్రాముఖ్యాన్ని తెలుపుతోంది. శ్రీ సార్ జీవిత పర్యంతం అనుసరించిన ఈ సేవ ఎన్నో భక్తులకు, సమాజానికి అవసరమైన వసతులనుకూర్చటమే కాకఅవి చేయటంలో నిష్కామ కర్మను ఎలా చేయవలె నోమనకు తెలుపుతాయి.

### మానసిక సేవకు మూలం గురు వాక్యంపై శ్రద్ధ /పాలనా?

శ్రీ మాష్టారి సాంగత్యంలో శ్రీ సార్ ఆచరించిన గురు సేవలో భాగాలు కాలం ఇవ్వటం, మహాత్ములను దర్శించటం, శ్రీ స్వామి పుస్తకం రచన. 'కాలంసమర్పించటం' అనే శ్రీ మాష్టారి మాటను శ్రీ సార్ ఆచరించిన వైనం ఎంత తీవ్ర రూపం దాల్చిందో కాలగతిని తెలియని సార్ ధ్యానం


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సూచిస్తే, శ్రద్ధతో అనుసరించే గురు వాక్య పాలన ఉత్తమ మానసిక సేవకు ఎలా దారి తీస్తుందో శ్రీ స్వామి సన్నిధిలో (మరే ఆకర్షణలు లేకుండా) శ్రద్ధతో విశేష కాలం గడపడం, శ్రీ సార్ దశాబ్ద కాలం హృదయపూర్వకంగా నిర్వర్తించిన పూజ తెలుపుతాయి.

## గురు కృప హృదయ హృదయగతం – ఆత్మస్థుని అనుసరణ ద్వారా గురు సేవ

శ్రీస్వామి వారి సాంగత్యంలో శ్రీమాష్టారికృప వల్ల కలిగిన విశేష అనుభవాన్ని హృదయ గతం చేసుకున్న వైనం శ్రీ స్వామి, సాయి ఇచ్చిన కఠినతరమైన ఆదేశాలను (నియమాలను) సంతోషం గా పాటించటంలో ప్రతిబింబిస్తుంది. శ్రీ స్వామి మౌనబోధను హృదయగతం చేసుకుని అనుసరించినవారి లో శ్రీ సార్ ప్రత్యేకంగా కనపడతారు. ఇచ్చట వాచాను భౌతికంగా నే కాక శ్రీ గురుని హృదయాన్ననుసరించి, స్వప్న సందేశాన్ని కానీ, ఆత్మ ప్రేరణల ను కానీ అనుసరించి నడిచే అత్యంత ఉత్తమమైన గురుసేవకు విశేషంగా తనను తాను సిద్ధం చేసుకోవటం ఎలాగో శ్రీ సార్ సజీవ ఉదాహరణ. నియమ పాలనలోని లోపాలను శ్రీ స్వామి పై ఆధారపడి సరి చేసుకోవటం:

- 3 నెలలు విపరీత ఆయాసం → నీ అన్నం నీవు తిను అన్న చీటి పాటించడంతోతొలగించు కోవడం
- మరల'స్వల్పంగా సడలిన నియమ పాలన → గొలగమూడి లో రాత్రి నిద్ర' ,
- కేవలశ్రద్ధ తో మనస్సును సిద్ధం చేసుకొని→ శ్రీ స్వామి వద్ద valentary retirement ఆదేశం పొందటం';

వారి మానసిక సేవకు ప్రతిగా క్రమంగా గొలగమూడి దాటి వెళ్ళనవసరం లేని మానసిక, శారీరక స్థిరత్వం స్వామి ఆదేసానుశారంగా పొంది పాటించటం, గురు సేవలో, శరణాగతిలో మరో పార్శ్వాన్ని తెలుపుతాయి.

## గురుసేవ లోనిలకడకుఆచరణాత్మక సాధన :

శ్రీ సార్ పూజ సార్థకం గా చేయుటకు తనకు తాను శిక్షణ నిచ్చు కోవటం ఈ magzine లో attach చేసిన సార్ speech కు సజీవ, ప్రత్యక్ష వ్యాఖ్య. **శరీరం గగుర్పాటు వచ్చేంతగా మనస్సు involve కాని, లయించని, గురువు ప్రసాదించిన దివ్యనుభవాలను హృదయపూర్వకంగా/ హృదయ గతం చేసుకుని స్మరించని పూజే కాదని అలా జరగాలంటే, సాధించాలంటేదానికి శరీరాన్ని, మనస్సును సిద్ధం చేసుకోవటంకోసం రోజంతటి అలవాట్లను, పరిస్థితులను, సాంగత్యాన్ని ఎంతగా మలచుకోవాలో శ్రీ సార్ జీవితం విధానంలో ప్రతిబంబిస్తుంది.** జిహ్వా చాపల్యానికి, ఇతరుల వత్తిడులకు, సమాజ మెప్పులకులొంగక గురు సూచనను గుర్తించి శరీరానికి సరి పడే ఆహారం తినటం, విమర్శ ము || గురు అప్రీతికరమైన వాటికి (గురు సేవకు ప్రతిబంధకాలైనవానికి) దూరంగా ఉండటం, సరైన సమయ పాలన (నిద్ర, ఆహారం, విహారాలలో) ము|| వన్ని సార్ ఎలా దశాబ్దాల కాలం పాటించారో మనం గుర్తుకు తెచ్చుకుని హృదయ గతం చేసుకోవచ్చు. వానిలో లోపాలను శ్రీ స్వామి ఎలా గుర్తింపు కల్గించి, హెచ్చరించారో 'గురు స్తుతి' పుస్తకంలోను, వానిని ఎలా సరిదిద్దు కోవాలో, సార్ ఎలా సరిదిద్దుకునారో 'శ్రీ మాస్టారి భోధామృతం' లోనుచూడవచ్చు. **విమర్శ చేసిన రోజు అలారం మోగక పూజకు హడావిడిగా వెళ్లి సరిగా చేయలేక పోవటం, తీపి మునక్కాడల కూర కొంచెం ఎక్కువగా తిన్నరోజు మనస్సు పూజలో లయం అవక పోవటం, ఇలాంటి వానికి ప్రతిగా, ప్రాయశ్చిత్తంగా 3 పూటలా జావతోనే వారం వున్న వైనం, మనకు గురు సేవలో పొరపాట్లు ఎలా వస్తాయో వానిని ఎలా తొలగించుకోవాలో తెలుపుతాయి.** అలా నిరంతరం 'మరుపే మరణం' అన్నమాష్టారిమాటకు తగినట్లుగా సద్వినియోగం చేసుకున్న వారు చేసే గురు సేవ ఎంత కృతార్థంగా జరుగుతుందో లోకాన్ని, శరీరాన్ని, సమయాన్ని మరచిగగుర్పాటుతో సార్ స్వామి గుడిలో చేసే పూజ ను స్మృతికి తెచ్చుకొని గుర్తించవచ్చు.

## గురు సేవ కు మూలం (ఒరుపురాయి):



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ఈవిధమైన గురు సేవకు భౌతికంగా చేసే పూజ, నిష్కామ మాత్రమే ప్రధానం కాదని, మరింత ముఖ్యంగా ఆత్మ పరిశుద్ధత, సిద్ధ్యాసిద్ధ్యాలను సమంగా తీసుకొనే యోగ సిద్ధి లేదా గురువు చేతిలోని పరికరంమని గుర్తుంచుకునే ఉపకరణం గా ఉండటం సహజసిద్ధమవటం అని శ్రీ సార్ ఆచరణ గుర్తు చేస్తుంది. కొన్ని సంవత్సరాలు సార్ ఏ విధమైన ద్రవ్యలాభం ఆశించక ఎంతో శ్రద్ధ, ఆసక్తితో పూజ చేసిన సార్ ను విపరీత సందర్భాల వల్ల పూజకు రానవసరం లేదంటే ఏమాత్రం బాధ పడటం కాని, లోటు గా భావించటం కాని లేకపోవటం, అలానే తలచిన సంఘ సేవకు, నిష్కామ సేవకు రిజిస్ట్రేషన్ లో కాని, నిర్మాణంలో కాని ఇబ్బందులు కలిగినప్పుడు చింత, ఫిర్యాదు లేక ముందుకు వెళ్ళడం, శ్రీ సాయి మాస్టర్ సమ్మేళనం (2008) సమయాలలో కూడా ఎందరో అందరిలో వారి ముందే వారిని విమర్శించినా, గొప్పవారు వారిని హర్షించినా, వానిని గూర్చి ఒకే ఒక సత్సంగంలో నేర్చుకోవలసినవి గుర్తింప చేసి వదిలివేయటం అసంతృప్తికి గురి కాక, గురుసేవ నుండి ప్రక్కకు తొలగని మానసిక స్థిరత్వము శ్రీ సార్ కే చెల్లింది. గురుసేవ అంటే భౌతికంగా ఏమో చేయటం మాత్రమే కాదని, ముఖ్యంగా మన హృదయస్తునకు శరణాగతులై 'దాని(హృదయగ్రంథి)పై గల పేడతట్టను బ్రద్దల కొట్టే సాధన అని' సార్ ప్రవర్తన ఆచరణాత్మక వాక్య.

### శరణాగతి తొ గురు కృప -గురు సేవకు పూర్ణ సౌలభ్యం :

ఇంతగా గురుసేవ ధ్యేయంగా కల్గిన వారికి, ఆ సాధనలో నిమగ్నమైన వారికి విశ్వగురు అనుగ్రహం ఎలా వుంటుందో సార్ జీవితం లోని ఎన్నో సంఘటనలు ప్రతిబింబిస్తాయి. స్వామి కిచ్చే సమయం సడలించలేని సార్ న్యూస్ పేపర్ లు చూడకున్నా వారి అమ్మాయికి బ్యాంకు ఉద్యోగానికి అవసరమైనవన్నీ వెంటనే సమకూడటం, ఇంటర్వ్యూ letter సకాలం లో అందకున్నా దివ్యంగా సమయానికి చేర్చటం, తప్పిపోయిన శేషయ్య భద్రంగా ఇంటికి వెతకకుండానే చేరటం, ఆరాధనా సమయంలో పొయ్యి వెలిగించుటకు కట్టెలు లేకుంటే కట్టెల బండిని ఇంటికే రప్పించటం, 1 kg బియ్యంతో వారం రోజులు అన్నానికి సరి పోయేలా చేయటం మొ|| గా గల ఎన్నో 'గురు స్తుతి' లోని సంఘటనలు సార్ శరణాగతినీ, స్వామి గురు కృపను తెలిపితే, అత్యంత కష్టాలకు సైతం చలించని నియమ పాలన 'కాలు విరిగిన సమయం లో పుత్తూరు డాక్టర్ ను పిలవకనే రప్పించటం', 'విరిగినచేయి దాని కాదే సరి కావటం' మొదలగు అద్భుత సన్నివేశాలు సార్ గురు సేవా దీక్షతను, సర్వ సమర్పణ ను తెలుపుతున్నాయి.

### విశ్వ గురు సేవ – ఆత్మ స్థితి:

శ్రీ సార్ ఆలోచనలను దగ్ధం చేయటానికి గల పూనికకు ప్రతిగా 'నారదబ్బ కాయల చెట్లకు కమలాఫలాలు స్వామి సృష్టించి' వారి సర్వ సమర్థతను తెలుపగా, ఈ విధంగా సర్వవిధాలా విశ్వ గురుసేవను చేసిన శ్రీ సార్ పొందిన ఆత్మ స్థితిని శ్రీ సార్ ద్వారా ప్రకటమైన ఎన్నో దివ్య లీలలు తెలుపుతున్నాయి. శ్రీ సార్ 'సాయి చేత ఆహార నియమం లో తన దివ్యానుభవాలతో సంతోషాన్ని పొందేలా మలచిన వైనం', "ప్రసాద్ చేత నిష్కామ కర్మ లో హృదయ పూర్వకంగా involve అవ్వాలన్న తపన రేకెత్తించి దానికి తగ్గ శారీరక, మానసిక స్థితిని దివ్యా అనుభవాలతో అనుగ్రహించిన విధం', 'నగేష్ చే శ్రీ సార్ అవసరాలను వారి భౌతిక చివరి కాలం లో ప్రత్యేకంగా ఆత్మ ప్రేరణ ద్వారా ప్రేరేపించి ఎన్ని వ్యయ ప్రయాసలకు ఓర్చి చేయించిన విధం', 'వేణుగోపాల్ గారిచే ప్రాణాపాయానికి సైతం వెరువని ధర్మ నిర్వహణకు, అందులో నిష్ఠాతను, తృప్తిని సాధింప చేసిన వైనం', 'సాయి శివ కు చదువు, విద్య, పరిశోధనలలో జీవితాన్ని సార్థకం చేసుకునే లా ప్రిపేర్ చేసి ఆ పరిస్థితులు, అవకాశాలు కల్పించటం', 'శివ రత్నాన్ని గొలగమూడిలో స్వామి సన్నిధిలో చక్కటి టీచర్ ఉద్యోగంతో స్థిర పరచటం' ఆదిగా ఎందరికో స్వామి సాంగత్యం, సత్సంగం, వారి సహచర్యం తొ చక్కటి అనుభవాలు ఇస్తూ గురు సేవకుకు ఉన్ముఖులను చేయటంపై గురు గీత పద్యానికి సంపూర్ణ వివరణ, మనకు గురు సేవా మార్గానికి ప్రత్యక్ష ఆలంబన.


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# సార్ లేఖలు

## విశ్వాసం- ఆహార నియమం – ఇంద్రియ(అ)చాపల్యాలు – శరణాగతి:

ఓం

గొలగమూడి

24-11-03

Dear Sai,

1) Mental గా enlightenment- శరణాగతి తర్వాత దిగజారి అసక్తులవటం : శరణాగతి అనేది ఒక రోజు చేసి తరువాత free గా ఉండటం కాదు. జీవితాంతం శరణాగతిలోనే ఉండాలి.

   ఈ నాటి mental enlightenment అది ఈ జన్మలో సాధించినది కాదు. అది పూర్వ జన్మ సాధనా ఫలితం. ఈ జన్మలో శరణాగతి పోగొట్టుకుని మానసికమైన చంచలత్వం వస్తుంది. దాంతో సత్, అసత్ గుర్తించే శక్తి పోయి, సద్గురువును వదిలి, (పైగా) తానే సద్గురువును అడ్డం పెట్టుకుని తానే ప్రజల బాధలు తీరుస్తున్నట్లు నటిస్తుంటారు. దాంతో మరల జిడ్డు అంటుకోసాగుతుంది. దిగజారి పోతాడు. తన డౌన్ ఫాల్ తను గుర్తించ లేడు ఎందుకని? తనను ఆశ్రయించిన వారి పొగడ్తలతో కళ్ళు మూసుకుపోతాయి. చివరకు చిప్ప చేతికి వస్తుంది. ఎంత enlightenmentment వచ్చినా తన గురువును వదలటం లోనే తన డౌన్ ఫాల్ మొదలైందని గుర్తించలేడు.

2) ఇంద్రియ చాపల్యాలకు లొంగక ఆచరించేదేలా?

   లొంగితే ఏమి? భగవత్ గీతలోచెబుతాడు –

   ఇంద్రియ లోలత్వం ద్వారా మానవుని ప్రజ్ఞ హరించి పోతుంది – గాలి వలన పడవ వేగం నశించినట్లు అంటారు. (ప్రజ్ఞ అంటే మానసిక, శారీరక సామర్థ్యాలు అని అర్థం )

   అవి పోయాక ఇక మనం ఎందుకు పనికి రాము. మనలో భల్లూకపు పట్టుదల వుండాలి. **ఈ పట్టుదల సడలకుండా వుండాలంటే నిత్యం సద్గురువు మనకు చేసిన సహాయాలు, ఇచ్చిన అనుభవాలు తలచుకుని పులకించి పోవాలి. పూజలో గగుర్పాటు రావాలి. నిత్యం గగుర్పాటు వచ్చేవిధం గా మన అనుభవాలు మననం చేస్తుండటమే గొప్ప పూజ. ఆ కాలమే సద్గురువుకు అర్పించిన ఉత్తమోత్తమ పుష్పం.** అప్పుడు ఇంద్రియ చాపల్యాలకు ఎందుకు లొంగకూడదో, భల్లూకపు పట్టుదల ఎందుకు అవసరమో తెలిసి వచ్చి ముందుకే వెళతాం కానీ వెనుకంజ ఉండదు. మనకిచ్చిన ఒక్క అనుభవాన్ని కూడా స్మరించని పూజ పూజే కాదు. అది యాంత్రికము లాంఛన ప్రాయమైనది. అనుభవాలు రాని వాళ్ళ సంగతి అలా ఉంచాలి. వాళ్ళు ఇతరులకిచ్చిన అనుభవాలు స్మరిస్తారు. స్మరించాలి. లేకుంటే అంతా wasteful thing.

3) మొదట రావలిసిన పరిణితి విశ్వాసమే : దానికి మార్గమేది ? i) పుణ్యంii) నియమ పాలన. విశ్వాసం కలిగాక అది బాగా పెరిగి మహా వృక్ష మవ్వాలంటే- మనకు సద్గురువు చేసిన మహోపకారాలను లోతుగా మననం చేస్తూ గగుర్పాటు చెందుతుండటమే. అలా చేస్తే మన విశ్వాసం సడలదు. అంతే కాక చక్కగా పెరుగుతుంది.

4) ఆహార నియమం ఎప్పుడూ అవసరమే. కారుకు పెట్రోలు బదులు క్రుడాయిలు కిరోసిన్ పోసి నడిపితే ఏమౌతుంది? కారు నడుస్తుంది. కానీ ఇంజన్ చాలా త్వరగా చెడి పోతుంది. Irreparable అవుతుంది. దైవం వచ్చి ఆహార నియమం చెప్పనక్కరలేదు. మన శరీరం ఏది తింటే సరిగా పని చేస్తుందో మనమే తెలుసుకోగలం. ఇంద్రియ చాపల్యాలకు లొంగకుండా భల్లూకపు పట్టుదలతో సాగటమే. బోంబే రైల్వే స్టేషన్ లో కిరోసిన్ స్టవ్ పెట్టి 2 kg బియ్యం అన్నం వండాను. అంతా సద్గురువు చే చేయబడింది.

**మొదట మనలో పట్టుదల ఉండాలి. భల్లూకపు పట్టుదల.**

ఆశీస్సులతో

పె. సు.

## పట్టుదలకు ప్రత్యక్ష వ్యాఖ్య:

om

గొలగమూడి

28 - 6 - 05

Dear Sai !

శ్రీ మాస్టారు గారు విద్యానగర్ సాయి మందిరానికి curing కు నీరు పోయమన్నారు. పది రోజులయి నాకు ఇంకా క్యూరింగ్ పని ఉండగానే మిగిలిపోయిన రాతిముక్కలు కంకర కొట్టించమన్నారు. 600 రూ. తీసుకుని(advance) మూడు నెలలైనా కొట్టలేదట. వాళ్ళు కొట్టకుంటే మా గ్రామం చెముడుగుంట నుండైనా మనుషులను తీసుకువచ్చి కొట్టించమన్నారు.ఇంతకుముందే కొందరు లెక్చరర్లు ఆ కూలీల కొరకు 6 కి.మీ.దూరం వెళ్లి అనేకసార్లు ప్రయత్నించి మానేసారు. వారు మాత్రం రాలేదు.శ్రీ మాస్టారు వదలలేదు.అది భల్లూకపు పట్టు.ఇతరులు చెమటోడ్చి సంపాదించిన పావలా,అర్ధరూపాయి, రూపాయి శ్రీ సాయి కి సమర్పించిన డబ్బు వృధా కాకూడదు అనేదే వారి ధ్యేయం.

నేను ఉదయం 5 గం.కి నిద్రలేచి 5½ గం.ల బస్సుకి వెళ్లి ఆపి మా బస్సు 3 కి.మీ.నడకలో 3,4 మార్లు వెళ్లి వారితో మాట్లాడినా వాళ్ళు రేపు వస్తామంటారు కాని రారు. ఈ రోజు కూడా అలాగే చెప్పారు. ఇక లాభం లేదు మా గ్రామం కలిచేడు లోని కూలీల కొరకు ప్రయత్నించాలని ఆ దోవన అట్లాగే కలిచేడు ప్రయాణమైనాను. నీళ్ళలో(నిల్వ)పోసిన చద్దన్నం రూములో ఉంది. ఎప్పుడైనా ఆ గ్రామం నుండి తిరిగివచ్చి 10 గం.కు పైన తినేది.ఈ రోజు రూము లో చద్దన్నముంది కాని అన్నం కొరకు

రూముకు రాలేదు. ఆ గ్రామం కలిచేడు అక్కడ బస్సు ఎక్కాలి. గూడూరు లో దిగి కలిచేడు బస్సు ఎక్కాలి. ఇంటికి చేరేసరికి మధ్యాహ్నం 4 గం.లైంది. అప్పుడు ఇంట్లో అన్నం లేదు. వాళ్ళను అన్నం వండమని నేను కూలీల కొరకు వెళ్ళాను. వాళ్లతో మాట్లాడి వచ్చేసరికి 5½ గం.లు సాయంత్రం. అకాలంలో ఎంత తినగలము. ఏదో కొంత తిని నిద్రపోయాను. ఇక రాత్రికి అన్నం తినలేదు. ఉదయాన్నే 6 గం. గూడూరు బస్సు.గూడూరు చేరి అక్కడనుండి కలిచేడు బస్సు ఎక్కి, కలిచేడులో దిగి కూలీల దగ్గరకుపోతే వాళ్ళు లేరు పనికి వెళ్లారు. ఉసూరు మంటూ 3 కి.మీ.నడిచి కలిచేడు రోడ్డు లో waiting బస్సుకొరకు.రూముకి చేరేసరికి 12 గం.లు మధ్యాహ్నం. ఆకలి దహించి వేస్తుంది. నేనెక్కడా ఏమీ తినను.వండి తినాలి.అన్నీ అంగటి నుండి తెచ్చుకోవాలి. గిన్నెలు కడగాలని గిన్నెలో చేయి పెడితే అన్నముంది, వాసన ఏమీ లేదు ఎర్రగడ్డ నంజుకుని 3 రోజుల నాటి చద్దన్నం తిన్నా.

## గురుసేవకు మానసిక సాధన : checklist

om

గొలగమూడి

22 – 5 – 05

Dear Sai !

సద్గురువు లభించగానే అంతా అయిపోయినట్లు కాదు. వారు చెప్పింది చేయాలి . అలా చేసేందుకు మాయ పొంచి ఉండి ఎప్పుడూ మనలను చేయనీయకుండా అడ్డు పడుతుంది. మాయకు లోబడినవాడు మానవుడే కాదురా అన్నారు. అంటే మానవుడకంటే హీనుడని అర్థం .

శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ చెప్పిన మాటలు గుర్తుంచుకో.

దైవీ హ్యేషా గుణమయీా మమమాయా దురత్యయా

మామేవయే ప్రపద్యన్తే మయా మేతం తరంతితే.

<u>**సద్గురువనెడి మంచి నౌక లభించినవారు :**</u>

1. ***అనుభవము నె డి కౌపీనము ను బిగించి***
2. ***అహంకారమను మిక్కుటమను బరువును పారవైచి***
3. ***సంకల్పములు, వికల్పములనెడి అలల నుండి తప్పించుకుని***
4. ***విషయాసక్తి అనెడు తీవ్రమైన వానదెబ్బ నుండి కాపాడుకుని***
5. ***ఆత్మబోధ యనెడు బల్ల కట్టునందుకుని***
6. ***వైరాగ్యమనెడు చేతులతో నెట్టుకొనుచు***
7. *శ్రద్ధా, సామర్థ్యము ల పై తేలుచూ*

*నన్ను పొందగలరు.*

పై ఏడు అంశము ల ద్వారా మనము శ్రద్ధ తో కృషి చేస్తూ ఉంటే తప్పవారి కృప మనకు కల్గదు. **పిచ్చి ప్రార్ధనలు లక్ష చేసినా అవి గాలికి పోతాయి. మనం శ్రద్ధతో చేసిన కృషి లెక్కలోనికి వస్తుంది.**

మొట్టమొదటనే నీ అనుభవాన్ని చూచుకుని ప్రవర్తించమంటారు. ఏది తింటే ఏమైంది, ఎంత తింటే ఏమైంది, ఏది తిన్నప్పుడు చదువు బాగాసాగింది ఎంత తింటే మనం హుషారుగా ఉండగలిగాము అనేవన్నీ అనుభవం ద్వారా తెలుసుకుని ఆచరించు. కఠోర నియమ పాలన చేయమంటారు. చాపల్యంబులు నసించనిదే వెయ్యి జన్మలైనా మనం అక్కడనే ఉంటామో ఇంకా దిగజారుతుంటామో తెలియదు. మిగతా విషయాలన్నీ వదిలేసి మనకు శ్రీ స్వామి వారిచ్చిన పనిమీద మనదృష్టంతా పెట్టాలి .

శ్రీ స్వామివారి ఆశీస్సులతో

పె.సు.


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

| | | | |
|---|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 | రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 | రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 | రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 | రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 | రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 | రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 | రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 | రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 | రూ॥ |
| 10 | శ్రీ మాష్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాష్టారు(1,2భాగములు)–శ్రీ మాష్టారి మంచిమాట) | 40 | రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 | రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 | రూ॥ |
| 13 | శ్రీ బూబ్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 | రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 | రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 | రూ॥ |
| 16 | శ్రీ యుత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 | రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 | రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 | రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 | రూ॥ |
| 20 | శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 | రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి అరతులు | 5 | రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 | రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. నమ్మనివారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర